# దేశంలోనే ఆదర్శం కంటి వెలుగు

- దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో పథకాల అమలు
- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జాజాల సురేందర్

**రామారెడ్డి:** అంధత్వ రహిత తెలంగాణే లక్ష్యంతో సీఎం కేసీఆర్ ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తోందని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. మండలంలోని గొల్లపల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. కంటి చికిత్స కోసం వచ్చే వారు కళ్ల అద్దాలు, మందులు ఉచితంగా పొందాలన్నారు. రామారెడ్డి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని 6 ఆరోగ్య ఉప కేంద్రాల భవన నిర్మాణాలకు రూ.1.20 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంపీపీ నారెడ్డి దశరథ్‌రెడ్డి, వైఎస్ ఎంపీపీ రవీందర్‌రావు, రైతు కమిటీ మండల అధ్యక్షుడు గురిజాల నారాయణరెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్‌గౌడ్, వివి ధ గ్రామాల సర్పంచులు లావణ్య, సంజీవ్, రాంరె డ్డి, రాజనర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించాలి


పంపిణీ చేసిన ప్యాడ్‌లు, పెన్నులతో విద్యార్థులు

**సదాశివనగర్:** కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని హెల్పింగ్ బ్రిడ్జి ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ప్రతినిధులు మురళి, క్రిష్ణాకర్ రావు, సంతోష్‌కుమార్ పదో తరగతి విద్యార్థులకు సూచించారు. మంగళవారం మండలంలోని పద్మాజివాడి ఉన్నత పాఠశాలలో సంస్థ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు విజయస్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు రాంమోహన్ రావు, సంతోష్‌కుమార్, ఉపాధ్యాయులు దామోదర్ రెడ్డి, రాజు పాల్గొన్నారు.

**ఆత్మవిశ్వాసం ముఖ్యం**

**లింగంపేట:** విద్యార్థులు భయం వీడి ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాయాలని హెల్పింగ్ బ్రిడ్జి ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ప్రతినిధులు సూచించారు. మండలంలోని శెట్పల్లి ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు విజయ స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రామానుజాచారి, సత్యనారాయణరెడ్డి, కృష్ణాకర్, రాజేశ్వర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సాయన్న, శ్రీనివాసులుశర్మ, సంగమేశ్వర్ పాల్గొన్నారు.

**రామారెడ్డి:** విద్య సహాయక సంస్థ ఆధ్వర్యంలో మద్దికుంట, రెడ్డిపేట్ తండాలో వెంకటలక్ష్మి, భాస్కర్ పదవ తరగతి విద్యార్థులకు ప్యా డ్లు, పెన్నులు పంపిణీ చేశారు. సర్పంచ్ రామ్‌రెడ్డి ,హెచ్ఎంలు ఆంజనేయులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**రాజంపేట:** మండలంలోని కొండాపూర్ ఉన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన నర్సింలు, రిటైర్డ్ హెచ్ఎం శంకర్ పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వాతి, జెడ్పీటీసీ కొండహన్మండ్లు, తహసీల్దార్ శాంత, ప్రధానోపాధ్యాయురాలు నళిని తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉపాధి అవకాశాలు ఏవీ?


మాట్లాడుతున్న రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

**రామారెడ్డి:** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలంగాణ రజక రిజర్వేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గోపి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షుడు మచ్చర్ల శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో గోపి మాట్లాడుతూ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేసినా పేపర్ లీకేజీల కారణంగా సమయంతో పాటు డబ్బు వృథా కావడం వల్ల నిరుద్యోగ యువత అయోమయంలో పడ్డారని ఆవేదన వ్యక్తంచేశారు. జిల్లా అధ్యక్షుడు మచ్చర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రులు, హాస్టళ్లలో, దేవాలయాలలో, రైల్వే, పోలీసు తదితర కార్యాలయాలల్లో దోభీ కాంట్రాక్టు రజకులకే కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ధర్మారం మహేష్, జిల్లా కార్యదర్శి ఓరగంటి శివరాజ్, మండల యూత్ నాయకులు రాజంపేట నర్సింలు, రాచమల్ల రమేష్, రాజేందర్ పాల్గొన్నారు.

## మొండికేసిన అంబులెన్స్



**కామారెడ్డి టౌన్:** ప్రమాదంలో గాయపడిన వారిని ఆస్పత్రికి తీసుకెళ్లే 108 అంబులెన్స్ ముందుకు కదలకుండా మొండికేసింది. దీంతో మరో 108 వాహనాన్ని తెప్పించి వాటి ద్వారా మెకానిక్ షెడ్డుకు తరలించారు. జిల్లా కేంద్రంలోని కన్పించిన దృశ్యాన్ని 'సాక్షి' క్లిక్‌మన్పించింది.

## ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి


మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసులు


దోమకొండలో కామారెడ్డి డీఎస్పీ సురేష్.

**నాగిరెడ్డిపేట:** ఉగాది పండుగ సందర్భంగా గోపాల్‌పేటలో నిర్వహించే ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు సూచించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో చీనూర్, వాడి, గోపాల్‌పేట, బంజర, లింగంపల్లికలాన్, గోలిలింగాల, మాల్తుమ్మెద, వదల్‌పర్తి తదితర గ్రామాలకు చెందిన నాయకులు, ప్రజలతో మంగళవారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలలో భాగంగా ఎడ్లబండ్ల ప్రదర్శన, బోనాల ఉరేగింపు, రథోత్సవంలో భక్తులు సంయమనం పాటించాలన్నారు. సమావేశంలో ఎల్లారెడ్డి సీఐ శ్రీనివాస్, నాగిరెడ్ ఎస్సై ఆంజనేయులు, సర్పంచ్‌లు మురళీ, కుమార్, పంచాయతీ కార్యదర్శులు కార్తీక్, సరేందర్, అజీమొద్దీన్, మహేష్‌గౌడ్, నర్సింలు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**దోమకొండ:** ఉగాది ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని కామారెడ్డి డీఎస్పీ సురేష్ సూచించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎడ్లబండ్ల నిర్వాహకులు, ప్రజాప్రతినిధులతో శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. ఉత్సవాల్లో ఎలాంటి అపశ్రుతులు దొర్లకుండా ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. భిక్కనూరు సీఐ తిరుపతయ్య, జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, తహసీల్దార్ కౌశిక, ఎస్సై సుధాకర్, ఏఎస్సై సుబ్రమణ్యచారి పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ కోసం స్థల పరిశీలన

**రాజంపేట:** మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌ను మంగళవారం ఏఎస్పీ అన్యోన్య తనిఖీ చేశారు. అనంతరం నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఏఎస్పీ వెంట ఎస్సై రాజు ఉన్నారు.

## నిస్వార్థ సేవతోనే గుర్తింపు



**మాచారెడ్డి:** నిస్వార్థంగా ప్రజలకు సేవలందిస్తేనే గుర్తింపు లభిస్తుందని మాచారెడ్డి ఎంపీపీ లోయపల్లి నర్సింగరావు అన్నారు. మంగళవారం ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎంపికై న 27 మంది సర్పంచులను ఆయన సన్మానించారు. మండలంలో ఉన్న 33 పంచాయతీలకు గాను 27 ఉత్తమ పంచాయతీలుగా ఎంపిక కావడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో సాయిబాబా, ఎంపీడీవో బాలకృష్ణ, ఎంపీవో నాగరాజు, వైస్ ఎంపీపీ జీడిపల్లి నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

## ఉగాది సంబరాలు


సంబరాల్లో సాందీపని కళాశాల విద్యార్థినులు

**కామారెడ్డి టౌన్:** జిల్లా కేంద్రంలోని సాందీపని డిగ్రీ కళాశాలలో దేశ్‌పాండే ఫౌండేషన్ విద్యార్థులు కాలేజ్ డేను మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు నూతన వస్త్రాలు ధరించి ఉగాది పచ్చడి, పోలేలు, పులిహోర మొదలైన వంటకాలను తయారు చేసి ఆరగించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ హరిస్మరణ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సాయిబాబు, అధ్యాపకులు మనోజ్, గణేష్ పాల్గొన్నారు.

**లింగంపేట:** మండలంలోని శెట్పల్లిసంగారెడ్డి, సజ్జన్‌పల్లి తదితర గ్రామాల్లోని పాఠశాలల్లో ఉగాది వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తీపి, చేదు, పులుపు, వగరు, ఉప్పు, కారం, షడ్రుచులతో తయారు చేసిన పచ్చడిని తిని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఒకరినొకరు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రధానోపాధ్యాయుడు బాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, సుమలత పాల్గొన్నారు.

**నాగిరెడ్డిపేట:** మండలంలోని బొల్లారం హైస్కూల్‌కు చెందిన పదోతరగతి విద్యార్థులు స్వయంగా పచ్చడిని తయారుచేసి ఉపాధ్యాయులకు, తోటి విద్యార్థులకు పంచి పెట్టి ఉగాది సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శివకుమార్, పీఈటీ నరేష్‌రెడ్డి, ఉపాధ్యాయులు వీరేంద్ర కుమార్, ప్రసన్న, దశరథ్, మహేష్, శ్రావణి, రవికుమార్, గంగారాం పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ అటవీ దినోత్సవం


నాటిన మొక్కల వద్ద అటవీశాఖ సిబ్బంది

**భిక్కనూరు:** ప్రపంచ అటవీ దినోత్సవాన్ని ఆ శాఖ సిబ్బంది మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అంతంపల్లి జాతీయ రహదారి పక్కన మొక్కలు నాటారు. ఎంపీపీ గాలిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఏటా ఐదు మొక్కలను నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కామారెడ్డి డివిజన్ అటవీశాఖ అధికారి గోపాల్‌రావు, ఎంపీడీవో అనంత్‌రావు, ఆత్మకమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, సర్పంచ్ మధుమోహన్‌రెడ్డి, ఎఫ్ఆర్‌వో రమేషు, సెక్షన్ అధికారి అనురంజని, పంచాయతీ కార్యదర్శి స్నేహ పాల్గొన్నారు.

## ఆర్టీసీ ద్వారా మెరుగైన సేవలు


మాట్లాడుతున్న ఆర్ఎం ఉషాదేవి

**మద్నూర్:** ఆర్టీసీ అందిస్తున్న మెరుగైన సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆ సంస్థ రీజినల్ మేనేజర్ ఉషాదేవి సూచించారు. డోంగ్లీ మండలంలోని ఎన్‌బుర సమీపంలో రాచన్న ఆలయం ప్రాంగణంలో మంగళవారం దివ్యాంగుల బస్‌పాస్ మేళా కార్యక్రమం నిర్వహించారు. దివ్యాంగులు బస్‌పాస్ కోసం సదరం సర్టిఫికెట్, ఆధార్ జిరాక్స్‌తో పాటు పాస్‌ఫొటో అందించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు స్వామి, జనాబాయి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శశాంక్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షుడి దిష్టిబొమ్మ దహనం


బాన్సువాడలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

**బాన్సువాడ టౌన్:** బాన్సువాడలో మంగళవారం పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను బీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి రాష్ట్రంలోనే బాన్సువాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే ఆయన కుటుంబ సభ్యులపై రేవంత్‌రెడ్డి ఆరోపణలు చేయడం తగదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గంగాధర్, కృష్ణరెడ్డి, అంజిరెడ్డి, ఎజాస్, పాత బాలకృష్ణ, శ్రీధర్, గోపాల్‌రెడ్డి, మోహన్‌నాయక్, లింగం, శ్రీనివాస్, అమెర్, కిరణ్ పాల్గొన్నారు.

**నస్రుల్లాబాద్:** మండల కేంద్రంలో మంగళవారం పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను బీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్ మాట్లాడుతూ స్పీకర్ పోచారం శ్రీనివాస్ కుటుంబ సభ్యుల గురించి తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ దివిటి శ్రీనివాస్ యాదవ్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు మాజిద్ ఖాన్ పాల్గొన్నారు.

## వర్షాలతో జొన్న పంటకు అపారనష్టం

**నిజాంసాగర్:** మండలంలోని మల్లూర్, మల్లూర్ తాండ శివారుల్లో బలమైన గాలులు, అకాల వర్షానికి నెలకొరిగిన జొన్న పంటను మంగళవారం క్లస్టర్ ఎఈవో రేణుక పరిశీలించారు. ఆయా గ్రామాల్లో 60 ఎకరాల్లో పంట దెబ్బతిన్నట్లు తెలిపారు.

**బాన్సువాడ రూరల్:** ఇటీవల కురిసిన అకాల వర్షంతో నష్టపోయిన పంటలను మంగళవారం వ్యవసాయశాఖ అధికారులు పరిశీలించారు. మండలంలోని కోనాపూర్, పులిగుండుతండాలో 53 ఎకరాల్లో పంట దెబ్బతిన్నట్లు గుర్తించారు.

## అటవీ సంపదను కాపాడాలి

**మాచారెడ్డి:** అటవీ సంపదను ప్రతి ఒక్కరూ కాపాడాలని మాచారెడ్డి ఇంచార్జి రేంజ్ అధికారిని సుజాత అన్నారు. ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా మాచారెడ్డిలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సెక్షన్ అధికారులు పవన్, శంకర్, జయశ్రీ, బీట్ ఆఫీసర్లు గోపాల్, శ్రీధర్, రామలీల, స్వప్న, శ్రీనివాస్ ఉన్నారు.

## అంధుల స్వచ్ఛంద సంస్థకు విరాళం



**పిట్లం:** మండల కేంద్రమైన పిట్లం బ్లూబెల్స్ పాఠశాల విద్యార్థులు సేకరించిన రూ. 1.29 లక్షలను పాఠశాల నిర్వాహకులు సంజీవ్ రెడ్డి, రజనీలు అంధుల, అనాథ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులకు వారు చెక్కును అందజేశారు.

## జనాభా ప్రకారం రిజర్వేషన్లు



**కామారెడ్డి అర్బన్:** జనాభాకు అనుగుణంగా ఉద్యోగాల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వనం గంగాధర్ డిమాండ్ చేశారు. మంగళవారం బీసీ సంక్షేమ సంఘం సమావేశం జిల్లా అధ్యక్షుడు సాప శివరాములు అధ్యక్షతన స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో నిర్వహించారు. ఈనెల 28, 29 తేదీల్లో ఢిల్లీలో నిర్వహించనున్న నిరహార దీక్షలకు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. బీసీ సంఘం నాయకులు ఎం .మోహనచారి, సీహెచ్ రాజయ్య, అబ్దుల్ అజీజ్, వడ్ల సురేష్‌కుమార్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

## కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలి

**ఎల్లారెడ్డి:** భవన నిర్మాణ రంగ కార్మికులకు ప్రభుత్వం రూ. 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు లక్ష్మణ్, సాయిబాబా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## తప్పిపోయిన వృద్ధుడిని అప్పగించిన పోలీసులు

**లింగంపేట:** మండలంలోని ఎక్కపల్లి తండా శివారు తప్పిపోయిన వృద్ధుడు బోధన్ మండలం బర్దీపూర్‌కు చెందిన తిమ్మయ్యగారి గురవయ్యగా పోలీసులు గుర్తించారు. వివరాలు సేకరించిన పోలీసులు ఆయన కుమారుడు నవీన్‌ను పిలిపించి అప్పగించారు. ఈ సందర్భంగా నవీన్ ఎస్సై శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆధ్యాత్మికం

**■ ఆంజనేయస్వామి చిత్రపటంతో ఊరేగింపు**



**నిజాంసాగర్:** బిచ్కుంద మండల కేంద్రంలో హనుమాన్ మాలదారులు మంగళవారం మహా పడి పూజ సందర్భంగా అంజనేయస్వామి చిత్ర పటంతో ర్యాలీ నిర్వహించారు.

**■ ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు**

**నిజాంసాగర్:** మండలంలోని నర్వ, సుల్తాన్‌నగర్, బూర్గుల్ గ్రామాల్లోని నల్లపోచమ్మ, ముత్యాల పోచమ్మ ఆలయాలు ఉగాది పండుగ ఉత్సవాలకు ముస్తాబు చేశారు.

**■ విశ్వకర్మ విగ్రహం..**

**భిక్కనూరు:** మండల కేంద్రంలో విశ్వకర్మ విగ్రహన్ని విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఊరేగించారు. అనంతరం కాళికదేవి ఆలయం వద్దకు తీసుకెళ్లి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

**■ ఉత్సవాలకు ముస్తాబైన పోచమ్మ ఆలయం**

**ఎల్లారెడ్డిరూరల్:** పట్టణంలోని ముత్యాల పోచమ్మ ఆలయం ఉగాది ఉత్సవాలకు ముస్తాబు చేశారు. బుధవారం సాయంత్రం ఎడ్ల బండ్ల ప్రదర్శన ఉంటుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

**■ నల్లపోచమ్మ జాతర**

**నాగిరెడ్డిపేట:** ఉగాదిని పురస్కరించుకొని మండల కేంద్రం గోపాల్‌పేటలో ఉన్న నల్లపోచమ్మ జాతర కోసం ఏర్పాటు పూర్తి చేశారు. బుధవారం నుంచి మూడు రోజుల ఉత్సవాలు నిర్వహించనున్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యల కోసం మంగళవారం ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ శ్రీనివాస్, ఎస్సై ఆంజనేయులు పరిశీలించారు.

**ఆమె బోనం ప్రత్యేకం...**

మెదక్ జిల్లా నాగ్సాన్‌పల్లికి చెందిన బాలమణి అనే ఓ భక్తురాలు ప్రతిఏటా జాతర ఉత్సవాలలో అమ్మవారికి బోనం సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది.

**■ నేటి నుంచి మత్తడి పోచమ్మ ఉత్సవాలు**

**లింగంపేట:** మండల కేంద్రం సమీపంలోని మత్తడి పోచమ్మ ఆలయం ఉగాది ఉత్సవాలకు ముస్తాబు చేశారు. అనంతరం వరుసగా ఎడ్లబండ్ల ప్రదర్శన, రథోత్సవం, కుస్తీపోటీలు నిర్వహించనున్నారు.

**■ రేపటి నుంచి ప్రవచనాలు**

**కామారెడ్డి అర్బన్:** టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో గురువారం నుంచి 29వ తేదీ వరకు రోజూ సాయంత్రం స్థానిక ఎన్‌జీవోస్ కాలనీలోని శ్రీలలితా త్రిపుర సుందరి ఆలయంలో రామాయణంపై ప్రముఖ పండితులచే ధార్మిక ప్రవచన సప్తాహం నిర్వహించనున్నట్లు ఉమ్మడి జిల్లా సమన్వయకర్త సీతారామచంద్రమూర్తి తెలిపారు.

## క్లుప్తంగా

### కానిస్టేబుల్‌ను అభినందించిన డీఎస్పీ



**దోమకొండ:** హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహించిన ఆల్ ఇండియా పోలీస్ క్రీడల్లో పతకాలు సాధించిన కానిస్టేబుల్ మహేశ్వర్‌రెడ్డిని మంగళవారం కామారెడ్డి డీఎస్పీ సురేష్ అభినందించారు. మహేశ్వర్‌రెడ్డి దోమకొండ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ రాష్ట్రం తరపున పోటీల్లో పాల్గొన్నారు. ఇటీవల నిర్వహించిన పోటీల్లో వాటర్‌స్పోర్ట్స్ లోయింగ్ విభాగంలో పతకం సాధించారు. కార్యక్రమంలో భిక్కనూరు సీఐ తిరుపతయ్య, ఎస్సై సుధాకర్ పాల్గొన్నారు.

### జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక



**తాడ్వాయి:** తాడ్వాయి మండలంలోని బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బాలయ్య ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. బుధవారం నుంచి 26వ తేదీ వరకు కేరళ రాష్ట్రంలో జరగనున్న పోటీల్లో పాల్గొంటారని వెల్లడించారు. ఈ సందర్భంగా బాలయ్యను ఉపాధ్యాయులు, పీఈటీలు గజ్జెల రమేష్, కృష్ణప్రసాద్, మల్లేష్‌గౌడ్, గణపతి, హీరాలాల్, స్వామి గౌడ్ అభినందించారు.

### ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరి

**దోమకొండ:** మండలంలోని అంచనూరు గ్రామంలో మంగళవారం రాత్రి పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలను తనిఖీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో భిక్కనూరు సీఐ తిరుపతియ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలను తమ వద్ద ఉంచుకోవాలని సూచించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బురాని సమత, ఎంపీటీసీ లక్ష్మి, దోమకొండ, బీబీపేట, రాజంపేట ఎస్సైలు సుధాకర్, సాయికుమార్, రాజు పాల్గొన్నారు.

### వేతనాలు చెల్లించాలి

**బాన్సువాడ టౌన్:** ఏరియా ఆస్పత్రి, మాత శిశు సంరక్షణ కేంద్రంలో పని చేస్తున్న కార్మికులకు బకాయి పడ్డ వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మాతా శిశు ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాసప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు, కార్మికులు కమర్, సంతోష్‌గౌడ్, యమునా, రాజు, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

### వనరులను వినియోగించుకోండి

**భిక్కనూరు:** సాంప్రదాయ వనరులను సద్వినియోగం చేసుకుంటే భవిష్యత్తులో వనరులకు ఎలాంటి కొరత ఉండదని సౌత్ క్యాంపస్ ప్రిన్సిపాల్ కవితా తోరన్, జీవశాస్త్ర హెచ్‌వోడి మాధవిలు అన్నారు. మంగళవారం సౌత్ క్యాంపస్‌లో నిర్వహించిన జీవశాస్త్ర పరిరక్షణ అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ విజయ్, డాక్టర్ సునిల్ తదితరులు పాల్గొన్నారు.

### జన చైతన్య యాత్ర పోస్టర్ల ఆవిష్కరణ

**భిక్కనూరు:** కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ 24న నిజామాబాద్‌లో సీపీఎం ఆధ్వర్యంలో జనచైతన్య యాత్ర నిర్వహిస్తున్నట్లు భిక్కనూరు జోన్ కార్యదర్శి కొత్త నర్సింలు తెలిపారు. మంగళవారం జన చైతన్య యాత్రకు సంబంధించిన పోస్టర్లను జంగంపల్లిలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఎం నేతలు చంద్రకళ, నర్సింలు, ప్రవీన్, పోశయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

### కవులకు సన్మానం



**కామారెడ్డి అర్బన్:** కవులు, రచయితలు సమాజానికి తమ రచనలు అందించాలని తెలంగాణ రచయితల వేదిక (తెరవే) జిల్లా అధ్యక్షుడు గఫూర్ శిక్షక్ సూచించారు. ప్రపంచ కవిత్వ దినోత్సవం సందర్భంగా మంగళవారం తెరవే ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు కవులను సన్మానించారు. పీతాంబర్, గంగాప్రసాద్, లింగం, రవీందర్, నవీన్ రెడ్డి, చంద్రకాంత్, నాగభూషణం, తిరుపతి, కరుణాకర్, నరసయ్య, రంగాచారిలు తమ కవితలను వినిపించారు.

### వ్యాయామం చేయించాలి

**గాంధారి:** దివ్యాంగ విద్యార్థులతో రోజూ వ్యాయామం చేయిస్తే సత్ఫలితాలు ఉంటాయని డాక్టర్ అరుణ్ కుమార్ సూచించారు. స్థానిక పాఠశాలలో విద్యార్థులకు ఆయన ఫిజియోథెరపి చేయించారు.

## సంక్షిప్తం

**తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు**

**నాగిరెడ్డిపేట:** వేసవికాలం ప్రారంభమైన నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీవో శ్రీనివాస్ సిబ్బందికి సూచించారు. బొల్లారం పంచాయతీ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.

**నీటిని పొదుపుగా వాడాలి**

**తాడ్వాయి:** నీటిని పొదుపుగా వాడాలని భూగర్భ జల శాఖ జిల్లా అధికారి సతీష్ సూచించారు. అంతర్జాతీయ నీటి దినోత్సవం సందర్భంగా ఎండ్రియాల్‌లో రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నీటి వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీపీవో వీరేషం, ఉప సర్పంచ్ నర్సింలు పాల్గొన్నారు.

**మోడల్ బిల్డింగ్ నిర్మాణ పనుల పరిశీలన**

**దోమకొండ:** మండలంలోని అంబారిపేట ప్రభుత్వ పాఠశాలలో రూ. 88 లక్షలతో నిర్మిస్తున్న మోడల్ బిల్డింగ్ నిర్మాణ పనులను మంగళవారం జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, వైస్ ఎంపీపీ బాపురెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఫిరంగి రాజేశ్వర్ తదితరులు పరిశీలించారు.

**ఉపాధి పనుల తనిఖీ**

**తాడ్వాయి:** మండలంలోని చిట్యాలలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఎంపీడీవో రాజ్‌వీర్ తనిఖీ చేశారు. వారానికి ఒక సారి కూలీలకు వేతనాలు చెల్లించేలా చూడాలని సిబ్బందికి సూచించారు.

**అంబేడ్కర్ యువజన సంఘం ఎన్నిక**

**నిజాంసాగర్:** ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రమేష్ ఎన్నికయ్యారు.

**యోగాతో ఆరోగ్యం**

**కామారెడ్డి అర్బన్:** యోగా, ధ్యానం కోసం రోజూ గంట సమయం కేటాయిస్తే ఆరోగ్యంగా ఉండొచ్చని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, సీనియర్ సిటిజన్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు పి.రాజేశ్వర్ అన్నారు. స్థానిక సీనియర్ సిటిజన్స్ ఫోరం భవనంలో ఆదివారం రాత్రి పతంజలి యోగ సమితి నాల్గవ వార్షికోత్సవం యోగాచార్యులు కాసర్ల రామచంద్రం అధ్యక్షతన నిర్వహించారు.

**కంటి పరీక్షలు చేయించుకోవాలి**

**బాన్సువాడ రూరల్:** మండలంలోని హన్మాజీపేట్ గ్రామంలో మంగళవారం ఎంపీపీ నీరజా వెంకట్రాంరెడ్డి పర్యటించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. అనంతరం కంటివెలుగు శిబిరానికి వెళ్లి ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు.

**పౌష్టికాహారం తీసుకోవాలి**

**పిట్లం:** గర్భిణీలు, బాలింతలు రోజు పౌష్టికాహారం తీసుకోవాలని సీడీపీవో కళావతి సూచించారు. మండలంలోని రాంపూర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు రాజమణి, ఇంద్ర, బాలింతలు, గర్భిణీలు, చిన్నారులు పాల్గొన్నారు.

**బాన్సువాడ రూరల్:** మండలంలోని ఇబ్రాహింపేట్ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పోషన్ అభియాన్ కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారులు గర్భిణులు, బాలింతలకు పోషక ఆహారం గురించి వివరించారు. సదస్సులో సూపర్‌వైజర్ శాహనావాజ్, అంగన్‌వాడీ కార్యకర్త సరిత పాల్గొన్నారు.